
సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నాగేశ్వరరావు

బయ్యారం, గార్ల అభివృద్ధి బాధ్యత నాదే

కార్యకర్తల సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరరావు

బయ్యారం, ఫిబ్రవరి 18: 'బయ్యారం, గార్ల మండలాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదే' అని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కోదండరామస్వామి కల్యాణ మండపంలో గార్ల, బయ్యారం మండలాల ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మ జిల్లా మంత్రిగా పని చేసిన తనకు బయ్యారం సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. గతంలో బయ్యారం, గార్లను ఎంతో అభివృద్ధి చేశానని, మరోమారు అవకాశం వచ్చిందని, రానున్న రోజుల్లో తోడ్పాటు అందిస్తామన్నారు. నేడు జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ మాట్లాడారు. సమావేశంలో నియెజకవర్గ ఇన్‌చార్జి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి రైలులో సాధారణ బోగీలు ఏర్పాటు చేయాలి

ఉత్తరాలను చూపుతున్న కమిటీ సభ్యులు

కేసముద్రం, ఏప్రిల్ 18: ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఏర్పాటు చేయాలని సాధారణ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. కోటి ఉత్తరాల ఉద్యమాన్ని గాంధీ మార్గంలో ప్రధానమంత్రికి పంపించే కార్యక్రమానికి గురువారం అంబేద్కర్ సెంటర్‌లో ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు 30కోట్ల మంది రైలులో ప్రయాణిస్తుండగా, సాధారణ బోగీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల ప్రయాణాన్ని దృష్టిలో పెట్టుకొని సాధారణ బోగీల సంఖ్యను పెంచాలని కోరారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రధాని మోదీకి లేఖ రాయాలని కోరారు. (టు,ది ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీస్, 152 సౌత్ బ్లాక్, రౌరైసినా హిల్స్, న్యూడిల్లీ 110011 చిరునామా)కు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొలిపాక వెంకన్న, మామిడాల శ్రీనివాస్, పోకల శ్రీనివాస్, హసిన్, దాసన్, కల్లెం శ్రీనివాస్, మంచెన శ్రీనివాస్, రావుల నరసయ్య, గురునాథం, గుబ మల్లయ్య, సూరజ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలి

మాట్లాడుతున్న డీన్ బలరాం

గూడూరు, ఏప్రిల్ 18: విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని కేవీవీ మాల్యాల ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి, వ్యవసాయ కళాశాల డీన్ బలరాం అన్నారు. గురువారం మండలంలోని కొల్లాపురం గ్రామంలో వ్యవసాయ కళాశాల వరంగల్ ఆధ్వర్యంలో బీఎస్సీ అగ్రికల్చర్ చివరి సంవత్సరం విద్యార్థులతో వారం రోజుల ఎన్ఎస్ఎస్ క్యాంపు ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు గ్రామీణ వ్యవసాయం, సమస్యలపై అవగాహన పెంచుకోవాలన్నారు. రైతుల సమస్యలు, పంట పండించే విధానంపై అవగాహన ఉండాలని, సేవా భావంతో ముందుకు వెళ్లి, భవిష్యత్‌లో ఉన్నతస్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు గ్రామంలో సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ గూడూరు బ్రాంచి మేనేజర్ బన్సీలాల్, కళాశాల డీన్ బలరాం, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ భార్గవి, అర్చన పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MUTHOJU VENKATAGIRI** (New Name), previously called **MUTHOJI VENKATAGIRI** (Old Name), and residing at H.No. 2-11-400, Vidyaranyapuri, Hanamkonda, Hanumakonda Dist.- 506009, T.S., India. and solemnly declare.

CHANGE OF NAME
★I, **FARHANA, W/o. MOHAMMED IMRAN,** R/o. H.No. 11-23-1253, L.B. Nagar, Warangal, Telangan State-506002, India. have Change my Name to **SAYYAD SONI** and solemnly declare.
NTW-00

లోన్స్
★SBH లో ఖాతా ఉన్న ప్రభుత్వ ఉద్యోగస్తులకు శుభవార్త, ఎటువంటి సమస్యలున్న Solve చేసి లోన్స్ ఇప్పించబడును. సంప్రదించండి సెల్ : 9493910808.
NTW-323304

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మాతా, శిశు సంరక్షణకు కృషి చేయాలి

జిల్లా వైద్యాధికారి కళావతిబాయి

కురవి: పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్, ఏప్రిల్ 18 : మాతా, శిశు సంరక్షణకు జిల్లాలోని వైద్యులు కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి బీ కళావతిబాయి అన్నారు. రాష్ట్ర కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆదేశాలతో గురువారం తన కార్యాలయంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, ప్రోగ్రాం అధికారులతో కలిసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ఆమె సమీక్షించి మాట్లాడారు. మతా, శిశు సంరక్షణ కార్యక్రమంలో గర్భిణుల నమోదును 12 వారాల్లో చేపట్టాలన్నారు. సాధారణ ప్రసవాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరగాలని, అందుకు ప్రతి వైద్యుడు తమ వంతు కృషి చేయాలన్నారు. ఆపరేషన్లు తగ్గించాలని, పిల్లలకు వంద శాతం వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. అసంక్రమిత వ్యాధులైన బీపీ, షుగర్, క్యాన్సర్ నిర్ధారణ అయిన 30 ఏళ్ల పైబడిన వారందరిని పరీక్షించి, రెండు వారాలకుపైగా దగ్గుతో బాధపడుతున్న వారికి పరీక్షలు చేయాలన్నారు. టెలీ మెడిసిన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు అంబరీష, మురళీధర్‌రావు, ప్రోగ్రాం అధికారులు నాగేశ్వర్‌రావు, సుధీర్‌రెడ్డి, విజయ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, డిప్యూటీ డెమో ప్రసాద్, పీహెచ్ఎన్ కావేటి మంగమ్మ, డీపీవోహెచ్ఎం రుక్ముద్దిన్, వసంత తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కురవి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ బీ కళావతిబాయి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను, లేబర్, మందుల నిల్వ గది, వార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆమె వెంట డిపూటీ డీఎంహెచ్‌వో అంబరీష, డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, పీహెచ్‌సీ డాక్టర్ విరాజిత, సిబ్బంది ఉన్నారు.

అప్రమత్తంగా విధులు నిర్వహించాలి

- సీఎం సభలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలి
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

ఎన్టీఆర్ స్టేడియంలో అధికారులతో సమీక్షిస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, ఏప్రిల్ 18 : సీఎం సభలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ అధికారులందరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. గురువారం అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఐపీఎస్ చేతన్ పండరీతో కలిసి జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సీఎం సభ భద్రత చర్యలు, బందోబస్తుపై సమీక్షించారు. హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనజాతర సభకు వస్తున్నారని, ఈ క్రమంలో పోలీసులు విధుల్లో పూర్తిగా నిమగ్నమై నిఘాతో వ్యవహరించాలన్నారు. రెండు రోజుల నుంచి బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేశామన్నా రు. సీఎం వచ్చినప్పటి నుంచి పట్టణం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన రహదారుల్లోనూ తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎం సభ పరిసర ప్రాంతాల్లో డ్రోన్లు, కెమెరాలు వాడొద్దని, వాడితే వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ట్రైనీ ఎస్పీ(బయ్యారంలో ప్రొబేషనరీ ఎస్సై)గా పని చేస్తున్న చేతన్ పండరీలు పూర్తి బందోబస్తు ప్రక్రియను పర్యవేక్షిస్తారని చెప్పారు. అదేవిధంగా ఈనెల 16 నుంచి ఎంపీ అభ్యర్థులుగా నామినేషన్ వేసేందుకు అన్ని రకాల బందోబస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి అక్రమంగా తరలించే నగదుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామని తెలిపారు. ఎస్పీ వెంట స్టేట్ ఐఎస్‌డబ్ల్యూ అధికారులు, మ హబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ దేవేందర్, మున్సిపల్ డీఈ ఉపేందర్ ఉన్నారు.

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కానున్నారు. దీంతో జిల్లా నాయకులు, పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. సీఎం వెంట మంత్రులు కొండా సురేఖ, దనసిరి సీతక్క హాజరవుతారని తెలిపారు.

మట్టి పరీక్షలు చేస్తున్న ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ

మట్టి పరీక్షతో రైతులకు మేలు

నర్సింహులపేట, ఏప్రిల్ 18: భూసార పరీక్షలు చేయడం వల్ల పంట వేసే సమయంలో పొలానికి కావాల్సిన పోషకాలు అందించే అవకాశం ఉంటుందని, తద్వారా రైతులకు మేలు జరుగుతుందని ఇన్‌చార్జి ఏవో రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో భూసార పరీక్షలు చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్ష చేసి పోషకాలు మాత్రమే అందించడంతో పంట మంచి దిగుబడి వస్తుందన్నారు. నేలకు సరిపడా పోషకాలు అందిస్తే వాతావరణంలో ఏర్పడే దుష్పరిమాణాలను అరికట్టడమే కాకుండా భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందన్నారు. రైతులు పాల్గొన్నారు.

జెర్సీలను అందిస్తున్న వెంకటరంగారెడ్డి

గ్రామీణ యువత అన్నిరంగాల్లో రాణించాలి

పెద్దవంగర, ఏప్రిల్18 : గ్రామీణ ప్రాంతాల్లోని యువత సమాజానికి ఆదర్శంగా ఉంటూ చదువుతో పాటు అన్ని రంగాల్లో ఉన్నతంగా రాణించాలని రావుల వెంకటరంగారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిట్యాల గ్రామంలో క్రీడాకారుల ప్రతిభ, నైపుణ్యాన్ని ప్రోత్సహిస్తూ క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు క్రీడాకారులకు మాజీ సర్పంచ్ రావుల సుధాకర్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన క్రికెట్ జట్టుకు జెర్సీలను అందించి అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా జెర్సీలు అందించిన దాతకు క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మహేశ్, సోమల్లు, రజనీకాంత్, యాకయ్య, రామ్ చరణ్‌తేజ్, ఉపేందర్, సుధీర్, శ్రీకాంత్, రియాజ్, రాకేశ్, సుమంత్ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ పుస్తకాల పంపిణీ

కేసముద్రం, ఏప్రిల్ 18: మండలంలోని కేసముద్రం విలేజి పాఠశాల విద్యార్థులకు గురువారం నేషన్స్ ఫస్ట్ హ్యూమన్ చైన్ ఫౌండేషన్– ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, ప్రేరణ, కెరీర్ గైడెన్స్ ఐఐటీ, జెఈఈ అవగాహన సదస్సు పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొత్త జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని పట్టుదలతో చదవాలని, పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పరికిపండ్ల అశోక్, ఇస్లావత్ సుమన్ పాల్గొన్నారు.

చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ

డోర్నకల్, ఏప్రిల్ 18: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో డోర్నకల్ ఎస్సీ, బీసీ కాలనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద సిబ్బంది గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేసి వివరాలను రికార్డులో నమోదు చేశారు. కార్యక్రమంలో చెక్‌పోస్ సిబ్బంది పాల్గొన్నారు.

యదార్థ సంఘటనల ఆధారంగా 'శరపంజరం'

మాట్లాడుతున్న నవీన్‌కుమార్, చిత్ర బృందం

తొర్రూరు, ఏప్రిల్ 18: గ్రామీణ జీవన నేపథ్యంలోని యదార్థ సంఘటనల ఆధారంగా శరపంజరం చిత్రం రూపొందించామని, ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని చిత్ర కథానాయకుడు, దర్శకుడు గట్టు నవీన్‌కుమార్ కోరారు. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చిత్రబృందం సమావేశంలో ఆయన మాట్లాడారు. 90 శాతం సినిమాను తొర్రూరు పరిసర ప్రాంతాల్లోనే చిత్రీకరించామని, ఇది పూర్తిగా జీరో బడ్జెట్ చిత్రమన్నారు. ఈ సినిమాలో పేరున్న నటులు ఎలాంటి పారితోషికం ఆశించకుండా పని చేశారని, ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వస్తున్నదన్నారు. జీరో బడ్జెట్‌లో ఇంత నాణ్యమైన సినిమా ఎలా తీశారని అనేక మంది అడుగుతున్నారని, అది మన ఆలోచనల్లో ఉండాలన్నారు. ఈ చిత్రాన్ని అందరూ థియేటర్లకు వెళ్లి చూసి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. నిర్మాత గణపతిరెడ్డి మాట్లాడుతూ.. దృఢ సంకల్పంతో నవీన్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించాడని, మంచి కథాంశాన్ని ఎంచుకొని సినిమాను తెరకెక్కించాడన్నారు. ప్రతి ఒక్కరూ చూసే మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నామని, ఈ చిత్రం విజయం సాధిస్తుందనే విశ్వాసం ఉందన్నారు. హీరోయిన్ లయ, జబర్దస్త్ వెంకీ, నటులు మేరుగు మల్లేశంగౌడ్, సోమయ్య, కెమెరామెన్ సిరిపాటి మస్తాన్, మ్యాజిక్ కల్యాణ్, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

సమ్మక్క ఇంటిపై కూలిన చింతచెట్టు

గాలి, దుమారంతో ఇంటిపై కూలిన చెట్టు

గూడూరు, ఏప్రిల్ 18: మండలంలో గురువారం మధ్యాహ్నం గాలి, దుమారం రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మట్టెవాడ గ్రామంలో తాటి సమ్మక్క ఇంటి పై భారీ చింతచెట్టు పడడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న సమ్మక్క భయంతో బయటికి పరుగులు తీసి ప్రాణాలు కాపాడుకున్నది. బాధితురాలికి ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించి ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. అలాగే ఈదురు గాలులకు పలుచోట్ల తోటల్లో మామిడి కాయలు నేలరాలాయి.

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 18: జిల్లాలోని మున్సిపాలిటీ పరిలో పని చేస్తున్న సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం ఆయన మానుకోట మున్సిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. గత నెల నుంచి పెరిగిన వేతనం ఇవ్వక పోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఎండ, వడ గాలుల నుంచి కార్మికులకు తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుచ్చకాయల శ్రీను, ఉపేందర్, రామస్వామి, యాకయ్య పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఓటు వేయడం సామాజిక బాధ్యత

కురవి(సీరోలు): అవగాహన కల్పిస్తున్న నోడల్ అధికారి మరియన్న, అధికారులు

మహబూబాబాద్, ఏప్రి ల్ 18 : ఓటు హక్కు పొందడం, ఓటు వేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్య తని స్వీప్ కార్యక్రమ నోడల్ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణం, సీరోలు, మరిపెడ మండలాల్లో స్వీప్ ద్వారా ఓటుహక్కు ప్రాధాన్యతపై ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఓటు హక్కు వినియోగం, ఓటు నమోదు ప్రాధాన్యతపై కలెక్టర్ అద్వైత్‌కుమార్ ఆదేశాలతో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి ప్రలోభాలకు ఓటర్లు లొంగకూడదని, నీతి, నిజాయితీ కలిగి, ప్రజలకు మేలు చేసే నాయకుడిని ప్రజాప్రతినిధిగా ఎన్నుకోవాలని సూచించారు. రాజకీయ నాయకులు ఇచ్చే తాయిలాలకు లొంగి ప్రజాస్వామ్య వ్యవస్థకు భంగం కలిగేలా చేయొద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మండల అధికారి వీరబాబు, తహసీల్దార్ శారద, పంచాయతీ సెక్రటరీ, ఈజీఎస్, ఐకేపీ, అంగన్‌వాడీ సిబ్బంది, సాంస్కృతిక సారథులు రవీందర్‌గౌడ్, బండ వెంకన్న, సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీరోలులో అవగాహన

కురవి(సీరోలు): సీరోలు మండలంలోని పలు గ్రామాల్లో ఓటు హక్కు, ఓటు వేయడం సామాజిక బాధ్యత, వంద శాతం ఓటింగ్ తదితర ఓటరు అవగాహన కార్యక్రమాలను స్వీప్ ఆధ్వర్యంలో స్వీప్ నోడల్ అధికారి జినుగు మరియన్న, అధికారులు నిర్వహించారు. పోలింగ్ పండుగ వాతావరణంలో ఓటర్లందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వీరబాబు, తహసీల్దార్ శారద, పంచాయతీ సెక్రటరీ, ఈజీఎస్ సిబ్బంది, ఐకేపీ సిబ్బంది, అంగన్‌వాడీ, ఆరోగ్యశాఖ సిబ్బంది, సమాచార, పౌర సంబంధాలశాఖ కళా జాత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎల్డీ నాయకులు

బుచ్చిరాములుకు నివాళి

గార్ల, ఏప్రిల్ 18: మండలంలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ దుబ్బేటి బుచ్చిరాములు ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న న్యూడెమోక్రసీ నాయకులు గురువారం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సక్రు, బోసగిరి మధు, నాగేశ్వరరావు, శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

కురవి, ఏప్రిల్ 18: ఆయిల్‌పామ్ రైతులు మేలైన యాజమాన్య పద్ధతు లు పాటించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జినుగు మరియన్న అ న్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో ఆయిల్‌పామ్ తోటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ముఖ్యంగా నీటి యాజమాన్యం, బిందు సేద్యం ద్వారా ఎరువులు ఇవ్వడం, మల్చింగ్, అంతర్ పంటల సాగు, ఎలుకల నుంచి కాపాడుకోవడం, అబ్లేషన్ పాటించడం వంటి సూచనలను రైతులకు వివరించారు. ఆయిల్‌పామ్ ఫీల్డ్ అధికారి నాగరాజు, బిందు సేద్యం ప్రతినిధి ఆగస్టీన్ పాల్గొన్నారు.

వీరభద్రస్వామిని దర్శించుకున్న హుస్సేన్‌నాయక్

కురవి, ఏప్రిల్ 18 : మండల కేంద్రంలోని వీరభద్రస్వామిఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ స్వామివారిని దర్శించుకొన్నారు. ఆలయ పూజారులు గోత్రనామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు బీజేపీ నాయకులు, స్వాగతం పలికారు. పెంటయ్య, శ్రీరామోజు నాగరాజు, జిల్లా నాయకుడు భద్రసేనగౌడ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

దంతాలపల్లి: మండల కేంద్రానికి చెందిన కన్నెబోయిన కృష్ణమూర్తి ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా, గురువారం బాధిత కుటుంబాన్ని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట సెంట్రల్ ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యుడు చీకటి మహేశ్‌గౌడ్, బీజేపీ నియోజకవర్గ అంసెబ్లీ కన్వీనర్ తాడ పుర్ణచందర్, మండల అధ్యక్షుడు సందెల శ్రీనివాస్, ధర్మారెడ్డి, రాణిరెడ్డి, అల్లం సాయికుమార్, దిలీప్‌రెడ్డి, ఉమేశ్, రాంబాబు, ప్రవీణ్ ఉన్నారు.

బాధిత కుటుంబాని పరమర్శిస్తున్న జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్‌నాయక్

జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా ఉమాకాంత దృపాటి

పూల మొక్క అందిస్తున్న కలెక్టర్

మహబూబాబాద్, ఏప్రిల్ 18: మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా ఉమాకాంత దృపాటిని ఎన్నికల కమిషన్ నియమించింది. గురువారం దృపాటి హైదరాబాద్ నుంచి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథి గృహానికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ స్వాగతం పలికి పూల మొక్క అందజేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

మతోన్మాద బీజేపీని ఓడించాలి

నర్సింహులపేట, ఏప్రిల్ 18: పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేశ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, నలధనం వెలికి తీస్తామని, ప్రభుత్వ రంగాలను కాపాడుతామని, పేదల ఖాతాల్లో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పిన బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ప్రశ్నించిన వారిపై మోదీ కేసులు పెట్టి జైలుపాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సోమిరెడ్డి, రాజశేఖర్, రామకృష్ణ, శ్రీనివాసరావు, సతీశ్‌గౌడ్, భిక్షం, ఉప్పలయ్య పాల్గొన్నారు.


కనకారెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

బాధిత కుటుంబానికి రెడ్యా పరామర్శ

దంతాలపల్లి, ఏప్రిల్ 18: మండలంలోని రేపోణి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నాగిరెడ్డి కనకారెడ్డి మృతి చెందగా, అతడి మృతదేహంపై గురువారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వొలాద్రి ఉమ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, సోషల్ మీడియా అధ్యక్షుడు చిల్లా రామకృష్ణ, నాయకులు వొలాద్రి మల్లారెడ్డి, కడుదుల మధుకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, శైలజా వెంకట్‌రెడ్డి, రామ్మూర్తి, రాంనర్సయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

24 నుంచి సడలమ్మ జాతర

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తగూడ, ఏప్రిల్ 18: మండల పరిధి వేలుబెల్లి గ్రా మంలోని రాయిబండాని గోత్రానికి సంబంధించిన ధనసరి, ఊకు, మంకిడి, ఆగబోయిన, భూపతి, ఐలబోయిన, దుగ్గార పు, బత్తుల, కోల, రేట, జబ్బు, దుగ్గి, ఎదుళ్లపల్లి, పాంబోయిన ఇంటిపేరు గత ఐదుగట్టు బండాని రాజులు ఈ